## స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు **ది.28-02-2024 బుధవారం** సాయంత్రం గం.04-00 లకు విజయవాడ నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది: 26-02-2024. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/255- ది.01-02-2024 గురువారం జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను మరియు ది.02-02-2024 శుక్రవారం జరిగిన స్థాయీ సంఘ ప్రత్యేక (బడ్జెట్) సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/256- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 32వ డివిజన్ బసవతారక నగర్ సూర్యా కాలనీ అవుట్ ఫాల్ డ్రైయిన్ యొక్క కల్వర్టు చాలా కాలం కిందట నిర్మించబడుట చేత కల్వర్టు లోపల చెత్త మరియు మట్టి పేరుకుపోవడం చేత కల్వర్టు తరచుగా మూసుకుపోవడం జరుగుట వలన సూర్యా కాలనీ మరియు బసవతారక నగర్ ప్రాంతాలు మునిగిపోవడం జరుగుతుంది. సదరు సమస్య దృష్ట్యా కల్వర్టు ని పునర్నిమించవలసినదిగా అయోధ్యానగర్ కో-ఆప్షన్ మెంబర్ కోరడమైనది.

కావున సదరు పని నిమిత్తం సుర్యాకాలనీలో కల్వర్టు నిర్మించుట కొరకు రూ.38.35 లక్షలతో అంచనాలను తయారు చేయడమైనది.

| S. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Construction of Cross culvert across Budameru Katta road for Surya colony outfall drain in Ayodhyanagar, 32nd Division. | **38.35** |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచడమైనది.
(Rc. E11-102520/2024)

3/257- విజయవాడ నగరపాలక సంస్థలో మొత్తము 24 హెల్త్ అసిస్టెంట్ పోస్టులు మంజూరు కాబడి యున్నవి. అందులో ప్రస్తుతము 12 మంది మాత్రమే హెల్త్ అసిస్టెంట్స్ గా పనిచేయుచున్నారు. మిగిలిన 12 పోస్టులు పదోన్నతి, రిటైర్మెంటు మరియు చనిపోవుట వలన ఖాళీలు ఏర్పడినవి.

విజయవాడ నగరపాలక సంస్థలో శానిటరీ సూపర్ వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్ మరియు హెల్త్ అసిస్టెంట్ పోస్టుల పదోన్నతులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము జారీ చేసిన ఉత్తర్వులు

జి.ఓ.యమ్.యస్.నెం.780, తేది.20-11-2008 ప్రకారము చేపట్టుట జరుగుతున్నది. సదరు గవర్నమెంట్ ఉత్తర్వుల ప్రకారము మొత్తము పోస్టులలో 30% డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా మరియు 70% పదోన్నతి ద్వారా భర్తీ చేయవలసినదిగా తెలుపబడినది. అనగా మొత్తము 24 హెల్త్ అసిస్టెంట్ పోస్టులకుగాను 17 హెల్త్ అసిస్టెంట్ పోస్టులను మాత్రమే పదోన్నతి క్రింద భర్తీ చేయవలసివున్నది. అందున మొత్తము 12 ఖాళీలలో 7 పోస్టులు మాత్రమే పదోన్నతిపై భర్తీ చేయవచ్చును. సదరు 7 పోస్టులలో గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హై కోర్ట్ వారు W.P No: 1643/2023 తేది: 25-01-2023 నందు ఒక హెల్త్ అసిస్టెంట్ పోస్టును కేసులో తుది తీర్పు వచ్చు వరకు ఖాళీగా ఉంచవలసిందిగా ఆదేశించినందున మిగిలిన 6 హెల్త్ అసిస్టెంట్ పోస్టులను మాత్రమే భర్తీ చేయవచ్చును.

సదరు ప్రభుత్వపు ఉత్తర్వులు ప్రకారము హెల్త్ అసిస్టెంట్ పోస్టులను అర్హులైన శానిటరీ మేస్త్రీల నుండి భర్తీ చేయవలసిఉన్నది. సదరు హెల్త్ అసిస్టెంట్ పోస్టునకు అర్హత ఏమనగా "ఇంటర్మీడియట్ లేదా దాని సమానముగా 10+2 బయోలాజికల్ సైన్సు లేదా మ్యాథ్స్, ఫిజిక్స్ మరియు కెమిస్ట్రీ ఆప్షనల్ సబ్జెక్టుగా ఉత్తీర్ణులై ఉండాలి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వముచే నియమించబడిన ఛైర్మన్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్స్ వారిచే జారీ చేయబడిన శానిటరీ ఇన్స్పెక్టర్ ట్రైనింగ్ కోర్సు సరిఫికేట్ లేదా ఏదైనా రాష్ట్ర / కేంద్ర ప్రభుత్వం గుర్తించబడిన సంస్థ ద్వారా జారీ చేయబడిన శానిటరీ ఇన్స్పెక్టర్ ట్రైనింగ్ కోర్సు సరిఫికేట్ పొందియుండాలి.

కావున ప్రస్తుతము ఖాళీగా వున్న 6 హెల్త్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయుటకుగాను శానిటరీ మేస్త్రీ క్యాడర్ నుండి అర్హత కలిగిన 12 మందితో సీనియారిటీ లిస్టును తయారు చేయడమైనది. జి.ఓ.యం.యస్.నెం.5, తేది.14-01-2003 ప్రకారం యస్.సి.(SC) క్యాడర్ నందు సరిపడింత (15%) ఉన్నందున మరియు ఎస్.టి (ST) క్యాడర్ నందు సరిపడింత లేనందున రోస్టర్ పాయింట్ 75 ఖాళీగా చూపబడినది. రోస్టర్-కమ్-సీనియారిటీ ప్రకారం 12 మందితో కూడిన ప్యానల్ నందు ఉంచుతూ ఈ ప్యానల్ ను ఆమోదించుటకుగాను మరియు జి.ఓ.యమ్.యస్.నెం.780, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్మెంటు (F1) డిపార్ట్మెంటు తేది.20-11-2008 ననుసరించి హెల్త్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయుటకుగాను స్థాయి సంఘం వారిని ఆమోదము కోరుచున్న ఈ ఆఫీసు సూచనను చదవడమైనది.

| వరుసనెం. | రోస్టర్ పాయింట్ నెం. | శానిటరీ మస్త్రి పేరు (సర్వశ్రీ) | కేటగిరి |
|---|---|---|---|
| 1 | 70-BC (A) | కలవకొల్లు రాంబాబు | BC-D |
| 2 | 71-OC (W) | బోయలపల్లి ఫిలిప్ | BC-C |
| 3 | 72-SC | కలవకొల్లు కృష్ణ | BC |
| 4 | 73-OC | వడ్డాది శ్రీనివాసరావు | SC |
| 5 | 74-BC (B) | బెవర యోగేంద్ర కుమార్ | BC-D |
| 6 | 75-ST | | |

| | | | |
|---|---|---|---|
| 7 | 76-OC | చింతా శేషుకుమార్ | OC |
| 8 | 77-SC | బంగారు ద్రోణాచారి | SC |
| 9 | 78-OC (W) | బర్నాల సూర్యనారాయణ | OC |
| 10 | 79-BC(A) | కర్నాటి నరసింహారావు | BC-D |
| 11 | 80-OC | కోడలి సింగు | SC |
| 12 | 81-BC (B) W | పాసాల రాజ కుమార్ | BC-B |
| 13 | 82-OC | షేక్ అయూబ్ | OC |

(ఆర్ సి. ఎఫ్ 2-123596/2023)

4/258- ది.21-11-2023వ తేదీన శ్రీ కూరపాటి రత్న కుమార్, వాచ్ మన్ గారి అర్జీని చదవటమైనది.

విజయవాడ నగరపాలక సంస్థ, ఇంజినీరింగ్ విభాగము నందు శ్రీ కూరపాటి రత్న కుమార్, Code No:7489 ది.21-08-2017 నుండి వాచ్ మన్ గా పనిచేయుచున్నాడు. అతను 10వ తరగతి పాసైనాడు అని మరియు హెవీ డ్రైవింగ్ లైసెన్సు కూడా 2008వ సంవత్సరము నుండి కలదని కావున తనకు డ్రైవరుగా పదోన్నతి కల్పించవలసినదిగా కోరియున్నాడు.

విజయవాడ నగరపాలక సంస్థలో 90 మంది డ్రైవర్ పోస్టులు మంజూరు కాబడి యుండగా, కేవలం 13 మంది మాత్రమే ప్రస్తుతం డ్రైవర్లుగా పనిచేయుచున్నారు. మిగిలినవి రిటైర్ మెంటు, ప్రమోషన్స్ మరియు చనిపోవుటచే ఖాళీలు ఏర్పడినవి.

Andhra Pradesh General Sub-Ordinate Service Rules issued vide G.O. Ms.No:965, Dt:21-10-1995 and A.P Last Grade Service Rules approved vide G.O.Ms No: 565, GA Services (B) Dept., Dt: 24-10-1992 రూల్స్ నెం :9 ప్రకారం ఎవరైనా ఉద్యోగి మూడు సంవత్సరములు సర్వీస్ పూర్తి చేసి, డ్రైవర్ పోస్టుకు అర్హత ఉన్న యెడల డ్రైవరుగా పదోన్నతి కల్పించవచ్చును. RPS-2022 ప్రకారము వాచ్ మన్ టైమ్ స్కేలు రూ.20,000 - 61,360 మరియు డ్రైవర్ యొక్క టైమ్ స్కేలు రూ.27,500 - 87,480/-. శ్రీ కూరపాటి రత్న కుమార్, వాచ్ మన్ కు 6 సంవత్సరముల సర్వీసు పూర్తి అయినది. మరియు హెవీ డ్రైవింగ్ లైసెన్సు కలిగియున్నారు.

కావున, శ్రీ కూరపాటి రత్న కుమార్, వాచ్ మన్ ని డ్రైవర్ గా RPS-2022 పే స్కేలు రూ.27,500 - 87,480 నందు ట్రాన్స్ఫర్ ఆఫ్ సర్వీస్ పద్దతి పై పదోన్నతి కల్పించు విషయములో తగు నిర్ణయం చేయవలసినదిగా స్థాయి సంఘం వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్ సి. ఎఫ్.2-121514/2023)

5/259- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.22-01-2024 నుండి ది.24-02-2024వ తేదీ వరకు ముగియు కాలమునకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.

[Rc.E.O.A. No.1/96 (B2)]

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయరు గారికి,

స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గార్లకు,

,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,

,, అందరు అధికారులకు,

,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,

,, కమీషనరు గారి టేబులునకు,

,, నోటీసు బోర్డునకు.

## <u>ది.28-02-2024వ తేదీ బుధవారం సాయంత్రం గం.4.00 లకు జరుగు స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయర్ గారి అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు</u>

***

6/260- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ప్రతిరోజు షుమారు 520 M.T చెత్త ఉత్పన్నమౌతున్నది. మొత్తము 64 డివిజన్ లలో సేకరించిన చెత్త మొత్తమును చిన్న మరియు పెద్ద చెత్త వాహనాల ద్వారా సింగ్ నగర్ ఎక్సెల్ ప్లాంట్ వద్దకు చేర్చి అక్కడ వాటిని వివిధ విధములుగా వేరు చేసి సదరు చెత్తను జిందాల్ waste to energy plant నాయుడుపేట, గుంటూరు జిల్లాకు తరలించడం జరుగుతున్నది. సింగ్ నగర్ ఎక్సెల్ ప్లాంట్ వద్ద దీనికి సంబంధించి ఆధునీకరణ పనులు జరుగుతున్నవి. ఇప్పటివరకు అక్కడ శానిటరీ ఇన్స్ పెక్టర్ గా విధులు నిర్వహించిన శ్రీ కె.అమృత రాజ్ కుమార్ గారు వ్యక్తిగత కారణముల వలన 31-12-2023 నుండి స్వచ్ఛంద పదవీ విరమణ చేసియున్నారు.

ప్రస్తుతము సింగ్ నగర్ ఎక్సెల్ ప్లాంట్ వద్ద ఇంకను ఆధునీకరణ పనులు జరుగుతున్నందునను మరియు మొన్న జరిగిన APCOS Strike మూలముగా మరియు సేకరించిన చెత్తను సైంటిఫిక్ గా వేరుచేసి ప్రతిరోజు చెత్తను జిందాల్ waste to energy plant నాయుడుపేట, గుంటూరు జిల్లాకు తరలించుటకు గాను ప్రస్తుతము అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి శిక్షణ / సూచనలు ఇచ్చుటకు గాను మరియు ఈ మొత్తము పని ఒక గాడిలో పెట్టేందుకు అక్కడే పనిచేసిన అనుభవము కలిగిన శ్రీ కె.అమృత రాజ్ కుమార్, శానిటరీ ఇన్స్ పెక్టర్ గారి సేవలు ఒక ఆరు నెలల కాలముపాటు అవసరము ఉన్నందున వారిని 1-02-2024 to 31-07-2024 వరకు గవర్నమెంట్ వారి నిబంధనలు ప్రకారము వారికి ప్రతినెల గౌరవ వేతనముగా రూ.48,445/- (50% of last basic, i.e Rs.96,890 / 2) చెల్లించు పద్ధతిపై నియమించుకొనటానికి గాను మరియు ఇందుకు అగు ఖర్చును విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ నుంచి చెల్లించుటకు గాను స్థాయి సంఘము వారి ఆమోదము కోరుతున్న ఈ ఆఫీస్ సూచనను చదవటమైనది.

(Rc.F2-117295/2023)

7/261- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని వర్క్స్ డివిజన్-3 నందు మంచి నీటి కుళాయి కనెక్షన్లకు సంబంధించి నీటి కుళాయి కనెక్షన్లు లేకుండా పన్ను వచ్చుచున్నది అని అర్జీలు వచ్చి ఉన్నవి. ఈ విధముగా మంచి నీటి కనెక్షన్ లేకుండా నీటి పన్ను వచ్చుచున్నది అని మొత్తముగా 8 అర్జీలు వచ్చి ఉన్నవి. ఈ యొక్క అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించగా మంచినీటి కుళాయి కనెక్షన్ లేకుండా పన్ను వచ్చుచున్నది అని తెలిసియున్నది మరియు “కుళాయి మేళా” సమయంలో మంచి నీటి కుళాయి కనెక్షన్ వేయకుండా పన్ను మాత్రమే వేసినారు అని తెలిసియున్నది.

ఇందుపై నీటి కుళాయి కనెక్షన్ ను ఆన్లైన్లో తొలగించుటకు ప్రస్తుతం ఉన్న బకాయి మొత్తము చెల్లించిన పిదప మాత్రమే వీలు పడుతుంది కానీ నీటి కుళాయి కనెక్షన్ లేకుండా నీటి పన్ను చెల్లించుటకు అర్జీదారులు నిరాకరించియున్నారు.

ఇందు నిమిత్తం పైన తెలిపిన విధంగా వర్క్స్ డివిజన్-3 పరిధిలోని 8 కనెక్షన్లకు సంబంధించి పంపు లేకుండా పన్ను వచ్చుచున్న (వివరములు జతపరచడమైనది) బకాయిలను తొలగించి కుళాయి కనెక్షన్ లేని వారికి ఇక పై నీటి పన్ను రాకుండా చేయుటకు అనుమతి కోరుచూ తయారు చేసిన ప్రియాంబుల్ స్థాయి సంఘము వారికి సమర్పించడమైనది.

(Rc.EE-III-111913/2022)

8/262- విజయవాడ నగర పాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 పరిధిలో 16వ డివిజన్ నందు ఉన్న భూపేష్ గుప్తా నగర్ అవుట్ ఫాల్ డ్రైన్ నుండి వర్షపు మరియు సీవర్ లైన్ వాటర్ దగ్గరలో వున్న కృష్ణానది లోనికి ప్రవహించుట వలన నది నీరు కలుషితం అవుతున్నది. దీనిని అరికట్టుటలో భాగంగా గౌరవ కమిషనర్ గారు పైన చెప్పబడిన నీటిని దగ్గరలోని 16వ డివిజన్ నందు ఉన్న చలసాని నగర్ DP స్టేషన్ వరకు పంపు చేసి మరియు STP నందు శుభ్రపరచవలసినదిగా ఆదేశించినారు.

ఇందు నిమిత్తము గౌరవ కమిషనర్ గారి ఆదేశములను అనుసరించి పైప్ లైన్ ఏర్పాటుకు గాను అంచనాలను తయారుచేయగా రూ.33.50 లక్షలు వచ్చియున్నది. కావున పైన తెలిపిన పనికి అగు వ్యయము విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులతో చేపట్టుటకు ప్రతిపాదనలను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| S.No. | Name of the work | Est. Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing pumping line from Bupesh guptha nagar outfall drain sump to Chalasani nagar DP station in 16th division Works division-III area. | 33.50 |
| Total | | 33.50 |

కావున పైన తెలుపబడిన పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా పనిని చేయుటకుగాను అంచనా వ్యయము రూ.33.50 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులతో చేపట్టుటకు పరిపాలన ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది.

(Rc.EE-III-103226 /2024)

9/263- విజయవాడ నగరపాలక సంస్థ పరిధి నందు ప్రజల సౌకర్యార్థం వారికి సమీపములో సచివాలయాల నందు విధులు నిర్వహించుటకు గాను ప్రైవేటు బిల్డింగ్స్ ను గవర్నమెంట్ వారి ఉత్తర్వులు G.O.Ms.No.37, Finance (FMU-TT&B) డిపార్ట్మెంట్, తేది.07/03/2016ను అనుసరించి చదరపు అడుగుకు రూ.15/- చొప్పున అద్దె ప్రాతిపదికన తీసుకొనవలసినదిగా ఆదేశించియున్నారు.

అందుపై విజయవాడ నగరపాలక సంస్థ నందు సదరు G.O.ను అనుసరించి స్థాయి సంఘం వారి తీర్మానం నెం.80, తేది.12/02/2020న ప్రైవేటు బిల్డింగ్స్ నకు 2 నెలలు అద్దె అడ్వాన్సు గాను మరియు చదరపు అడుగుకు రూ.16/- నుండి రూ.19/- చొప్పున, గవర్నమెంట్ వారు నిర్ణయించిన చ.అ. రూ.15/-నకు గాను అదనపు ఖర్చును విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ నుంచి చెల్లించుటకు గాను ఆమోదించడం జరిగినది.

విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలో మొత్తము 90 వార్డు సచివాలయములకు గాను 58 సచివాలయములను గవర్నమెంట్ భవనముల యందు, మిగిలిన 32 వార్డు సచివాలయములను 19 ప్రైవేటు భవన యజమానుల నుండి అద్దె ప్రాతిపదికన తీసుకొని సదరు భవనముల నందు సచివాలయములను నిర్వహించుచున్నారు. సదరు ప్రైవేటు భవనములను చదరపు అడుగు ఒక్కంటికి రూ.15/-, రూ.16/- మరియు రూ.19/-ల చొప్పున అద్దె ప్రాతిపదికన లీజు అగ్రిమెంటు ద్వారా అద్దెకు తీసుకొనటమైనది. అందు 19 సచివాలయాలకుగాను 17 వార్డు సచివాలయముల ప్రైవేటు భవనములకు రెండు సంవత్సరముల లీజు కాలము ముగిసినందున వారికి మరియొక సంవత్సరము 5% పెంపుదల పై సదరు భనములను విజయవాడ నగరపాలక సంస్థ వారికి లీజు పోడిగించుటకు గాను వారి యొక్క అంగీకారమును తెలియజేసినారు. సదరు 19వార్డు సచివాలయములు మరియు భవన యజమానుల యొక్క వివరములు దిగువ పట్టికలో తెలియజేయడమైనది.

| వరుస నెం. | ప్రైవేటు భవన యజమాని పేరు శ్రీ / శ్రీమతి | సచివాలయము నెం. | నెలకి చెల్లించుచున్న అద్దె రూ. | 5% పెంపు | చెల్లించవలసినది | లీజు కాలము ముగిసినది | పెంపుదల చేయవలసిన లీజు కాలము |
|---|---|---|---|---|---|---|---|
| 1 | TSB Narayana Murthy and TNV Satish | 113, 114, 115 | 43292 | 2165 | 45457 | 31-12-2023 | 01-01-2024 to 31-12-2024 |
| 2 | Kota Maha Lakshmi, W/o.(Late) Kota Lakshmi Narasimha Murthy | 131, 132 | 16223 | 811 | 17034 | 31-12-2023 | 01-01-2024 to 31-12-2024 |
| 3 | P.Suneetha | 126, 127 | 29138 | 1457 | 30595 | 31-12-2023 | 01-01-2024 to 31-12-2024 |
| 4 | Chinni Venkata Subbarayudu Gupta | 128, 129 | 25673 | 1284 | 26957 | 31-12-2023 | 01-01-2024 to 31-12-2024 |
| 5 | Gudipati Sudharshan | 141, 142, 143 | 30476 | 1524 | 32000 | 31-12-2023 | 01-01-2024 to 31-12-2024 |
| 6 | Gudipati Vasantha Lakshmi | 144 | 30476 | 1524 | 32000 | 31-12-2023 | 01-01-2024 to 31-12-2024 |
| 7 | Sikhakolli Venkata Subramanyam Ayyappa Kumar | 176, 178 | 9639 | 482 | 10121 | 31-12-2023 | 01-01-2024 to 31-12-2024 |
| 8 | Sana Ramu | 175 | 6962 | 348 | 7310 | 31-12-2023 | 01-01-2024 to 31-12-2024 |
| 9 | Sri Gunupudi Nagesh Kumar | 122, 123 | 18750 | 938 | 19688 | 30-06-2023 | 01-07-2023 to 30-06-2024 |
| 10 | Shaik Mahamood | 187 | 9000 | 450 | 9450 | 12-08-2023 | 13-08-2023 to 12-08-2024 |
| 11 | Kurapati Satyanarayana | 119 | 12500 | 625 | 13125 | 04-08-2023 | 05-08-2023 to 04-08-2024 |
| 12 | Sikhakolli Ravi Kishore | 116 | 11000 | 550 | 11550 | 27-08-2023 | 28-08-2023 to 27-08-2024 |
| 13 | Kurra Sivaram Kumar | 118 | 11000 | 550 | 11550 | 28-08-2023 | 29-08-2023 to 28-08-2024 |
| 14 | Kurapati Sreelakshmi | 159 | 12500 | 625 | 13125 | 04-08-2023 | 05-08-2023 to 04-08-2024 |
| 15 | Shaik Ahmadulla | 171, 172 | 12000 | 600 | 12600 | 06-09-2023 | 30-08-2023 to 31-07-2024 |
| 16 | Kalakanti Suchetha Krupalani | 149 | 9000 | 450 | 9450 | 08-09-2023 | 09-09-2023 to 08-09-2024 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 17 | Fouzia Tabbassum | 222, 223, 224 | 15000 | 750 | 15750 | 16-08-2023 | 17-08-2023 to 16-08-2024 |
| 18 | Rajagiri Shashikala | 170, 177 | 16000 | 0 | 16000 | 0 | 25-12-2023 to 24-12-2024 |
| 19 | Shaik Rahamathunnisa | 194 | 12191 | 0 | 12191 | 0 | 16-11-2022 to 15-11-2024 |
| | | Total = | **3,30,820** | **15,133** | **3,45,953** | | |

పై పట్టిక నందు తెలిపిన విధముగా పాత అద్దె నెలకు రూ.3,30,820/-లు (సం.నకు రూ.3,30,820 X 12 నెలలు = రూ.39,69,840/-) 5% పెంపుదల తర్వాత నెలకు రూ.3,45,953/-లు (సం.నకు రూ.3,45,953 X 12నెలలు = రూ.41,51,436/-) లకు గాను **సం.నకు రూ.1,81,596**/-లు అధనముగా ఖర్చు అగును.

కావున, G.O.Ms.No.37, Dated 07/03/2016 అనుసరించి, ప్రైవేటు బిల్డింగ్స్ నందు సచివాలయాల విధులు నిర్వహించుటకుగాను ప్రతి రెండు సంవత్సరములకు 5% అద్దె పెంపుదల చేయు విషయముపై స్థాయి సంఘము వారికి వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.A1-103300/2020)

10/264- విజయవాడ నగరపాలక సంస్థ నందు ప్రజల సౌకర్యా ర్ధం వారి సమీపములో సచివాలయాల నందు విధులు నిర్వహించుటకు 286 వార్డు సచివాలయములకు గాను సర్కిల్-2 పరిధి నందు మొత్తము 96 సచివాలయములు గలవు. వాటిలో 72 సచివాలయములు గవర్నమెంట్ భవనముల యందు నిర్వహించుచున్నాము. మిగిలిన 24 వార్డు సచివాలయములను ప్రైవేట్ బిల్డింగ్స్ నందు గవర్నమెంట్ వారి **G.O.Ms.No.37, Finance (FMU-TT&B) డిపార్ట్ మెంట్, తేది.07-03-2016** ను అనుసరించి చదరపు అడుగుకు రూ.15/- చొప్పున అద్దె ప్రాతిపదికన తీసుకొనబడినవి.

విజయవాడ నగరపాలక సంస్థ సదరు G.O ను అనుసరించి **స్థాయి సంఘం వారి తీర్మానం నెం.80, తేది. 2-02-2020** న ప్రైవేట్ బిల్డింగ్స్ నకు 2 నెలలు అద్దె అడ్వాన్స్ మరియు చదరపు అడుగుకు రూ.16/- నుండి రూ.19/- చొప్పున, గవర్నమెంటు వారు నిర్ణయించిన చ.అ. రూ.15/- నకు గాను అదనపు ఖర్చును విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ నుంచి చెల్లించుటకు గాను ది.01-01-2020 నుండి 31-12-2021 రెండు సంవత్సరముల కాలమునకు ఆమోదించడం జరిగినది.

సర్కిల్-2 పరిధిలో గల 26 వార్డు సచివాలయములను ప్రైవేట్ బిల్డింగ్స్ నందు భవనములను చదరపు అడుగు ఒక్కొంటికి రూ.15/- నుండి రూ.19/-ల చొప్పున అద్దె ప్రాతిపదికన లీజు అగ్రిమెంటు ద్వారా ది.01-01-2022 నుండి 31-12-2023 **స్థాయి సంఘం వారి తీర్మానం నెం.SCR No.SC/2022-2023/2/2 తేది.04-04-2022** రెండు సంవత్సరముల కాలము వరకు 5% అద్దె పెంపుదల మరియు 01-01-2022 నుండి 31-12-2022 వరకు ఒక్క సంవత్సరమునకు లీజు కాలము పెంపుదలకు ఆమోదించడం అయినది. ది.01-01-2023 నుండి 31-12-2023 వరకు **స్థాయి సంఘం వారి తీర్మానం నెం. SCR No.SC/2022-2023/178, తేది.6-02-2023** ను అనుసరించి లీజు కాలము పెంపుదల చేయడమైనది.

సచివాలయం నెం.206, 263, 265 మరియు 266 వార్డు సచివాలయములను రెండు ప్రైవేట్ బిల్డింగ్స్ నుండి ఖాళీ చేసి విజయవాడ నగరపాలక సంస్థ వారు నూతనముగ నిర్మించిన భవనములలోకి తరలించడం జరిగినది.

24 సచివాలయముల ప్రైవేట్ భవనముల రెండు సంవత్సరముల లీజు కాలము ది.31-12-2023న ముగిసియున్నది. కావున సదరు 24 వార్డు సచివాలయములకు సంబంధించిన భవన యజమానులు వద్ద నుండి ది.01-01-2024 నుండి 31-12-2025 వరకు మరియొక రెండు సంవత్సరముల కాలము వరకు 5% చొప్పున పెంపుదల సదరు భవనములపై విజయవాడ నగరపాలక సంస్థ వారికి అద్దె పొడిగించుటకు గాను వారి యొక్క అంగీకారమును తెలియచేయుచూ నూతన లీజు అగ్రిమెంట్ పత్రములను స్వీకరించడం జరిగినది.

సదరు 24 వార్డు సచివాలయములు మరియు భవన యజమానుల యొక్క వివరములు దిగువ పట్టికలో తెలియజేయడమైనది. ది.01-01-2024 నుండి ప్రస్తుత అద్దె 5% పెంపుదల వివరములు ఈ క్రింది చూపిన పట్టిక నందు తెలియజేయటమైనది.

| VIJAYAWADA MUNICIPAL CORPORATION | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| **PRIVATE BUILDINGS CIRCLE-2 AREA (SACHIVALAYAMS) 2024** | | | | | | | | | |
| **Sl. No.** | **Elec. Ward** | **Name of the Private Building Owner** | **Sachivalayam Numbers Accommodated** | **Total Extent in Square feet** | **New Lease Date** | | **Old Rent Per Month Rs.** | **5% Enhancement Rent Rs.** | **Enhanced Rent to be paid** |
| | | | | | **From** | **To** | | | |
| **1** | **2** | **3** | **4** | **5** | **6** | **7** | **8** | **9** | **10** |
| 1 | 44 | Malladi Nagamani | 202, 203, 204 | 2000 | 01-01-2024 | 31-12-2025 | 37800 | 1890 | 39690 |
| 2 | 45 | M.Rambabu | 206 | 660 | 01-01-2024 | 31-12-2025 | 12000 | 600 | 12600 |
| 3 | 45 | Vallaboina Venkata Nagaraju, S/o V.V.V.Hanumanth a rao | 207, 208, 209, 210 | 3522 | 01-01-2024 | 31-12-2025 | 62868 | 3143 | 66011 |
| 4 | 46 | Lanka Rajesh, S/o (Late) Venkateswararao | 212 | 656 | 01-01-2024 | 31-12-2025 | 11025 | 551 | 11576 |
| 5 | 46 | Smt.Jalasutram Ramulamma, W/o. Narasimharao, | 213 | 690 | 01-01-2024 | 31-12-2025 | 11592 | 580 | 12172 |
| 6 | 51 | Smt.Musunuri Sailaja, W/o. M.Samba Siva Rao | 228, 229, 230 | 3000 | 01-01-2024 | 31-12-2025 | 47250 | 2363 | 49613 |
| 7 | 52 | Smt.Kanchanapalli Suvarna Manjari, W/o. Ravindranadh | 239, 240,241 | 3800 | 01-01-2024 | 31-12-2025 | 59850 | 2993 | 62843 |
| 8 | 53 | 1) Smt.Gunduboyina Padma, W/o. G.Koti Prasad, 2) Gunduboyina Koti Prasad, S/o.Venkataratna m | 250, 251 | 1950 | 01-01-2024 | 31-12-2025 | 34808 | 1740 | 36548 |
| 9 | 53 | Smt.Boyapati Mangamma, W/o B.Chinachennaiah, | 247, 248, 249 | 2000 | 01-01-2024 | 31-12-2025 | 35700 | 1785 | 37485 |

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 10 | 55 | Tella Ratna Deepika, W/o. Boppuri Rajkumar, (GPA Holder) Tella Devadattham, S/o. T.J.Sundararao, | 259, 260 | 1480 | 01-01-2024 | 31-12-2025 | 23310 | 1166 | 24476 |
| 11 | 56 | Pitla Mohana Rao, S/o. Narasimha Rao, | 264 | 1050 | 01-01-2024 | 31-12-2025 | 17640 | 882 | 18522 |
| 12 | 58 | Ch.Satya Subrahmanyam | 277 | 1001 | 01-01-2024 | 31-12-2025 | 15015 | 751 | 15766 |
| 13 | 58 | Smt.Dunavar Thakur Padma Bhai, W/o. Dunavar Thakur Satyanarayana Singh | 278 | 718 | 01-01-2024 | 31-12-2025 | 12075 | 604 | 12679 |
| 14 | 58 | Smt.Polakam Rama Sundari, W/o. Rama Chandrarao, | 279 | 919 | 01-01-2024 | 31-12-2025 | 14963 | 748 | 15711 |
| 15 | 58 | Gunja Sudhakar | 276 | 806 | 01-01-2024 | 31-12-2025 | 15225 | 761 | 15986 |
| 16 | 59 | Devi Reddy Lokeswara Reddy, S/o. D.Venkata Reddy, | 280 | 765 | 01-01-2024 | 31-12-2025 | 12852 | 643 | 13495 |
| 17 | 59 | Kollipara Venkata Lakshmi Narayana, S/o. (Late) Ramasubbarao | 284, 285 | 1229 | 01-01-2024 | 31-12-2025 | 20647 | 1032 | 21679 |
| 18 | 1 | Paladugu Bala Sekhara Rao | 01,02,03 | 3840 | 01-01-2024 | 31-12-2025 | 60480 | 3024 | 63504 |
| 19 | 1 | Atmakuri Veeraraju, | 4 | 900 | 01-01-2024 | 31-12-2025 | 14175 | 709 | 14884 |
| 20 | 1 | Mohammed Inayatulla, | 238 | 780 | 01-01-2024 | 31-12-2025 | 12075 | 604 | 12679 |
| 21 | 5 | Attili Sirisha, **(Paid Rs.6441/- GST 18% per month along with the rent.)** | 29,30,31 | 1803 | 01-01-2024 | 31-12-2025 | 34077 (40211) GST@18 % 6134/- | 1704 | 35781 (42222) GST@ 18% 6441/- |
| 22 | 19 | Manepalli Prasanna & M.V.V.S.N.Murthy | 36,93 | 1596 | 01-08-2023 | 31-12-2024 | 23940 | 1197 | 25137 |
| 23 | 5 | Surendra Babu Sajja | 94 | 835 | 01-08-2023 | 31-12-2025 | 12525 | 626 | 13151 |
| 24 | 20 | V.Rama Krishna Prasad | 95 | 806 | 01-08-2023 | 31-12-2025 | 12090 | 605 | 12695 |
| **TOTAL** | | | | | | | **613982** | **30699** | **644681** |

కావున G.O.Ms.No.37, తేది.07-03-2016ను అనుసరించి పై తెలిపిన 24 సచివాలయముల ప్రైవేట్ బిల్డింగ్స్ నకు 5% అద్దె పెంపుదలతో (ఒక చదరపు అడుగుకి రూ.20/- లోపు) రెండు సంవత్సరములు అనగా 01-01-2024 నుండి 31-12-2025 వరకు అద్దె పెంపుదల మరియు ఒక సంవత్సరమునకు అనగా 01-01-2024 నుండి 31-12-2024 వరకు లీజు కాలము పొడిగించు విషయముపై స్థాయి సంఘం వారికి వ్రాసిన ఆఫీసు సూచన చదవటమైనది. (Rc.No.A6-103301/2020)

11/265- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన డా.యన్.టి.ఆర్. కమర్షియల్ కాంప్లెక్స్ నందలి గ్రౌండ్ ఫ్లోర్ నందు గల షాపు నెం.59, 60, 61 & 62 షాపులను లీజుకు కేటాయించుటకు ది.09-02-2024న తెలుగు (వార్తా) దినపత్రిక నందు ప్రకటన జారీ చేయగా, సదరు 4 షాపులకు 12 మంది టెండరు షెడ్యూల్స్ ను కొనుగోలు చేసి, 11 మంది మాత్రమే టెండర్లు దాఖలు చేసియున్నారు. టెండరు నోటిఫికేషన్ ప్రకారము, ది.23-02-2024న టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించుటకు గాను టెండరు బాక్స్ తెరువగా, షాపు నెం.59కి మూడు (3), షాపు నెం.60కి మూడు (3), షాపు నెం.61కి రెండు (2) మరియు షాపు నెం.62కి మూడు (3) టెండర్లు దాఖలు అయినవి. టెండరుదారులు ఆఫీసు వారు నిర్ణయించిన EMDని మొత్తము చెల్లించినందున సదరు టెండరుదారులను బహిరంగ వేలమునకు అనుమతించడమైనది. టెండరు-కం-బహిరంగ వేలము నందు టెండరుదారులు ఆఫర్ చేసిన గుడ్ విల్ వివరములను ఈ క్రింది తెలిపిన పట్టికలో పేర్కొనడమైనది.

| వ నెం. | షాపు నెం. | టెండరు దారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ రూ. | సీల్డ్ టెండరు లో ఆఫర్ చేసిన గుడ్ విల్ మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD రూ. | నెలసరి అద్దె రూ. |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 1 | 59 | Manchikanti Madhusudhana Rao, D.No.31-2-6/A, Flat No.501, 5th Floor, Pragati Towers, Veeraiah Street, Maruthi Nagar, VJA-04. Cell No.9848219691. | 5,99,400/- | 9,55,000/- | **10,10,000/-** | 1,49,850/- | 16,650/- |
| 2 | | Gelli Naresh Babu, Thotavari Street, 7th Line, Flat No.102, Adidev Residency, Singh Nagar, VJA. Cell No.9347555111. | 5,99,400/- | 9,35,000/- | 9,90,000/- | 1,49,850/- | 16,650/- |
| 3 | | Jannu Srinivasa Rao, D.No.1-10A, Jujjuvaram, Pamarru, Krishna-521157. Cell No.9848726709. | 5,99,400/- | 9,10,000/- | 9,75,000/- | 1,49,850/- | 16,650/- |
| 4 | 60 | Atmuri Veera Raghavaiah Naidu, D.No.74-6/1-9C, Flat No.402, Ecolite-I, Ayyappa Nagar, Patamata, VJA-07. Cell No.9246756666. | 5,99,400/- | 8,50,000/- | **10,15,000/-** | 1,49,850/- | 16,650/- |
| 5 | | Kolusu Naga Nancharaiah, D.No.2-34, Yadava Puram, Pamarru, Krishna -521127 Cell No.9908327393. | 5,99,400/- | 8,40,000/- | 9,95,000/- | 1,49,850/- | 16,650/- |
| 6 | | Yadam Raja Sekhar, D.No.74-6/5-10, Flat No.194, Lakshmi Spaces, Nehru Road, Ayyappa Nagar, VJA—07. Cell No.7396384535. | 5,99,400/- | 8,35,000/- | 10,00,000/- | 1,49,850/- | 16,650/- |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 7 | 61 | Kunal Bharath,<br>D.No.29-25-32A,<br>Vemuri vari Street,<br>Suryarao Pet,<br>Vijayawada-02.<br>Cell No.8712449955. | 5,99,400/- | 9,65,000/- | **10,30,000/-** | 1,49,850/- | 16,650/- |
| 8 | | Kankipati John Ravi Kumar,<br>D.No.8-6-38,<br>Lakshmaiah Veedhi,<br>Wynchi Pet, VJA-01<br>Cell No. | 5,99,400/- | 9,10,000/- | 10,25,000/- | 1,49,850/- | 16,650/- |
| 9 | 62 | Karira Bharat Kumar,<br>D.No.29-25-32A,<br>Near Anjaneya Swamy Temple, Suryaraopet,<br>VJA-02.<br>Cell No.8125702570. | 5,99,400/- | **10,45,000/-** | 10,30,000/- | 1,49,850/- | 16,650/- |
| 10 | | Devaguptapu Venkata Suryanarayana Murthy,<br>D.No.SF-1, Nirmala Apartment,<br>Srinivasanagar Bank Colony, VJA<br>Cell No.8949488302. | 5,99,400/- | 9,25,000/- | 9,70,000/- | 1,49,850/- | 16,650/- |
| 11 | | Koganti Lakshmana Rao,<br>D.No.10-34,<br>Main Road,<br>Guntupalli, NTR District.<br>Cell No.9440991111 | 5,99,400/- | 9,70,000/- | 10,10,000/- | 1,49,850/- | 16,650/- |

అందుపై, బహిరంగ వేలము మరియు సీల్డ్ టెండరుల నందు షాపు నెం.59నకు శ్రీ మంచికంటి మధుసూధన రావు గారు ఎక్కువ మొత్తం రూ.10,10,000/-లను ఆఫర్ చేసినందున, షాపు నెం.60నకు శ్రీ అత్మూరి వీర రాఘువయ్య నాయుడు గారు ఎక్కువ మొత్తం రూ.10,15,000/-లను ఆఫర్ చేసినందున, షాపు నెం.61నకు శ్రీ కునాల్ భరత్ గారు ఎక్కువ మొత్తం రూ.10,30,000/-లను ఆఫర్ చేసిననందున మరియు షాపు నెం.62నకు శ్రీ కరిర భరత్ కుమార్ గారు ఎక్కువ మొత్తం రూ.10,45,000/-లను ఆఫర్ చేసి హెచ్చు టెండరుదారులుగా నిలిచియున్నారు.

పై పట్టికలో చూపబడిన షాపు నెం.59, 60, 61 & 62లకు బహిరంగ వేలములో హెచ్చు మొత్తము గుడ్ విల్ ఆఫర్ చేసిన హెచ్చు టెండరుదారుల యొక్క టెండరును ఆమోదించిన యెడల, సదరు టెండరుదారుల నుండి బ్యాలెన్సు గుడ్ విల్ మరియు మొత్తము గుడ్ విల్ పై GST @ 18% మరియు 6 నెలల అద్దెను సెక్యూరిటీ డిపాజిట్ గాను, ఎలక్ట్రిసిటీ డిపాజిట్ ఒక షాపునకు రూ.15,000/-ల చొప్పున వసూలు చేసిన తదుపరి అమలులో వున్న GST రేట్లతో కలిపి, Column No.8లో చూపబడిన నెలసరి అద్దె చెల్లించు పద్దతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజు కేటాయించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N3-120004/2020 – E.No.51564)

12/266- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-II పరిధిలో 30వ డివిజన్ దేవి నగర్ కెనాల్ బండును అభివృద్ధి చేయవలసిందిగా కార్పొరేటర్ గారు కోరి ఉన్నారు.

పైన పేర్కొనబడిన పనికి గాను ప్రతిపాదనను రూ.47.75 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

| Sl. No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing path ways, water supply and greenery for devinagar canal bund in circle-II area. | 47.75 |

పైన పేర్కొనబడిన పనికి గాను అంచనా విలువ రూ.47.75 లక్షలు సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు సదరు ప్రతిపాదనను పరిపాలన ఆమోదము కొరకు స్థాయి సంఘము వారిని కోరడమైనది.

(Rc.E3-PD3(Parks)-101223/2024)

13/267- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 58వ డివిజన్ నందలి Y.V రావు ఎస్టేట్ మెయిన్ రోడ్డు ఇన్నర్ రింగ్ రోడ్డు నుండి 10వ క్రాస్ రోడ్డు వరకు మెటల్ రోడ్డుగా ఉన్నది. సదరు ఈ రోడ్డు నందు నివసించు ప్రజలు బాగా ఇబ్బందులకు గురి అగుచున్నారు, అచ్చట ప్రజల అభ్యర్ధనపై గౌII శ్రీ మల్లాది విష్ణు వర్ధన్ గారు, విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు & వైస్ చైర్మన్ రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వారు సదరు ఈ రోడ్డును తారు రోడ్డుగా అభివృద్ధి పరచవలసినదిగా కోరియున్నారు. కావున ఈ రోడ్డును బి.టి సర్ఫేసుతో అభివృద్ధి చేయుటకు రూ.49.92 లక్షల అంచనా ఖర్చుతో ఈ క్రింది తెలిపిన పనిని చేపట్టుటకు ప్రతిపాదించడమైనది.

| S. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing BT Road with Hot Mix process to the YV Rao Estate Main Road from IRR to YV Rao estate 10th cross road in 58th division. | 49.92 |

కావున, పైన తెలిపిన పనికి అగు వ్యయమును వి.యం.సి సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు చేయుటకు స్టాండింగ్ కమిటీ వారి ముందుంచడమైనది.

(Rc.No.E11-103303/24 )

14/268- విజయవాడ నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగమునకు సంబంధించిన భవన నిర్మాణ అనుమతులపై ప్రభుత్వము వారిచే ఏర్పాటు చేయబడిన ఆన్ లైన్ యాప్ నందు ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అమలుకాబడుచున్న విధానాలను ఆన్ లైన్ ద్వారా M/s. Soft Tech. Engineers Limited, Pune వారి ద్వారా కంప్యూటరీకరణ చేయగా ప్రాజెక్టు కార్యాచరణ తదుపరి నగరపాలక సంస్థ సిబ్బందికి సపోర్టు చేయుటకు గాను సదరు ఆన్ లైన్ యాప్ నందు నిర్దేశిత ఫార్మాట్ డేటా ప్రకారం రిపోర్టులు తయారు చేయవలసివున్నందున అవసరములకు తగినట్లుగా విజయవాడ నగరపాలక సంస్థ సిబ్బందితో పాటు అర్హత కలిగిన మరియు అనుభవజ్ఞులను M/s. Soft Tech. Engineers Limited, Pune వారు ఈ క్రింది సిబ్బందిని ఒక్కొక్కరికి నెలకు రూ.50,000/- చొప్పున ది.26-02-2018 నుండి ది.31-01-2019 వరకు విజయవాడ నగర పాలక సంస్థ జీత భత్యాలు చెల్లించు పద్ధతిపై కేటాయించుట జరిగినది.

| ఏజన్సీ వివరములు | టెక్నికల్ సిబ్బంది వివరములు | మొత్తం పని దినములు | శాంక్షన్ చేసిన తదుపరి చెల్లించవలసిన వేతనము (GST తో కలిపి) రూ. |
|---|---|---|---|
| M/s. Soft Tech. Engineers Limited, Pune. | DCE అనూష కొత్తూరు | 301 | 5,91,967 |
| | గాయత్రి గుడిసేవ | 303 | 5,95,900 |
| | కూనపరెడ్డి జ్యోతి మేఘన | 303 | 5,95,900 |
| మొత్తం | | | 17,83,767 |

మరియు కమీషనరు & డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్, గుంటూరు వారి సర్క్యులర్ నెంబరు:Roc.15026/23/2016/I, Dt.12-11-2021 ద్వారా పైన తెలియజేసిన కాలంలో విజయవాడ నగరపాలక సంస్థలో ఆపరేషన్ సపోర్ట్ ఫేజ్‌కు మించి మ్యాన్ పవర్ కొనసాగింపు గురించి ఏజెన్సీ యొక్క క్లెయిమ్‌ను, అర్హత ఉన్న మొత్తాన్ని నేరుగా చెల్లించాలని ఆదేశించియున్నారు.

కావున M/s. Soft Tech. Engineers Limited, Pune వారి ద్వారా అనుభవజ్ఞులైన టెక్నికల్ సిబ్బంది విధులు నిర్వహించినందున వారికి చెల్లించవలసిన వేతనముల మొత్తము రూ.17,83,767/-లను విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుట కొరకు గౌరవ స్థాయీ సంఘము వారి ముందు వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి. జి9-120873/2023)

15/269- నగరపాలక సంస్థ లో వివిధ చోట్ల గల పబ్లిక్ టాయిలెట్స్ (నమ్మ టాయిలెట్స్) మొత్తము 19నెం. 2 సంవత్సరముల కాలమునకు నిర్వహించుటకు నోటీసు నెం.Rc.SE-122004/2023, ది:02-02-2024 ప్రకారము 2nd Call RFP పిలవడమైనది.

ఈ టాయిలెట్స్ నిర్వహణకు అవసరమగు ముఖ్య నిబంధనలు ఈ క్రింది విధముగా ఉన్నవి:

1. ఏజెన్సీ వారు 8 గంటలకు ఒక షిఫ్టు గా పరిగణించి అవసరమగు సిబ్బందిని నియమించి టాయిలెట్స్ పరిశుభ్రతను నిబంధనలకు లోబడి పాటించవలెను. అన్ని సెలవు దినములలో కూడా ఈ పద్ధతిని పాటించవలెను.
2. టాయిలెట్స్ పరిసర ప్రాంతములలో ఎవరూ బహిరంగ మూత్ర విసర్జన చేయకుండా ఏజెన్సీ వారు బాధ్యత వహించవలెను.
3. టాయిలెట్స్ నిర్మాణమునకు ఏదైనా రిపేర్లు సంభవించిన యెడల ఏజెన్సీ వారు ఆ రిపేర్లు చేసి నిర్మాణమును కాపాడగలరు.
4. టాయిలెట్స్ నిర్వహణ నగరపాలక సంస్థ అధికారులు అనగా S.I/S.O/AMOH రెగ్యులర్ గా తనిఖీలు నిర్వహించెదరు. ఆ సమయమున ఏదైనా నిర్వహణ లోపము గుర్తించిన యెడల ఆ తప్పును తప్పనిసరిగా ఏజెన్సీ వారు సరిచేసుకోవలెను.

5. నిర్వహణ లోపముల యందు నిర్లక్ష్యము వహించిన యెడల ఏజెన్సీ వారికి నోటీసు ఇచ్చుట జరుగును.
6. ఏజెన్సీ వారు నిర్వహణ ఒప్పందాన్నికుదుర్చుకునే ముందు 3 నెలల ముందస్తు చెల్లింపు D.D/B.G రూపంలో VMCకి డిపాజిట్ చెల్లించాలి.
7. O&M వ్యవధిలో అన్ని విద్యుత్తు లేదా ఏవైనా ఇతర ఛార్జీలు ఏజెన్సీ వారు భరించవలెను. ప్రతి నెల 15వ తేదీలోపు అన్ని బకాయిలను క్లియర్ చేయాలి.
8. 3 నెలలు దాటి మొత్తము నగదు నగర పాలక సంస్థ కు జమ చేయని యెడల పనిని రద్దు చేయుట జరుగును.
9. టాయిలెట్స్ అప్పగించు సమయమున ఏ విధముగా ఉన్నవో కాల పరిమితి అయిన పిదప మరల నగర పాలక సంస్థకు అదే విధముగా అప్పగించవలెను.

**అపరాధ రుసుము:**

టాయిలెట్స్ నిర్వహణ నిబంధనల మేరకు లేని యెడల ఈ క్రింద అపరాధ రుసుములను నిర్వాహకులచే నగరపాలక సంస్థ కు చెల్లించవలెను.

| | | |
|---|---|---|
| 1 | పరిశుభ్రత పాటించని యెడల 10 నంబర్లు నాణ్యతా అంచనాను అతిక్రమించిన యెడల. | రూ.500/- ప్రతి అతిక్రమణకు |
| 2 | పరిశుభ్రత పాటించని యెడల 11-20 నంబర్లు నాణ్యతా అంచనాను అతిక్రమించిన యెడల | రూ.1000/- ప్రతి అతిక్రమణకు |
| 3 | పరిశుభ్రత పాటించని యెడల 21-30 నంబర్లు నాణ్యతా అంచనాను అతిక్రమించిన యెడల | రూ.2000/- ప్రతి అతిక్రమణకు |

RFP నోటీసుకు స్పందనగా M/s. Chandu Sanitation Workers Welfare Association Vijayawada, M/s. Ujjwal Sanitation Social Service Organization Hyderabad, M/s. Sai Sanitation Social Service Organization, Vijayawada, M/s. Dhanoosh Economically Poor People Seva Samiti, Guntur మరియు V.Malyadri, Class-III Civil Contractor వారు ది:12-02-2024న RFP లు సమర్పించినారు. ఈ ఐదుగురు RFP లను విశ్లేషించగా వారిలో M/s. Sai Sanitation Social Service Organization Vijayawada, M/s. Chandu Sanitation Workers Welfare Association Vijayawada మరియు M/s. Ujjwal Sanitation Social Service Organization Hyderabad వారు అర్హత పొంది యున్నారు. వారి యొక్క price bid ను 24-02-2024న తెరుచుట జరిగినది. వాటి వివరములు ఈ విధముగా వున్నవి:

| S. No. | Project Name | Name of the Agency participated in RFP | Monthly Fee payable to VMC after maintenance of all the Toilets (In Rs.) | Fee for 2 years (In Rs.) | Remarks |
|---|---|---|---|---|---|
| 1 | Appointment of Agency/Company for O&M of Namma Public toilets (19 Nos) at different locations in VMC area for a period of 2 years (2nd Call) | **M/s. Sai Sanitation Social Service Organization, Vijayawada** | **1,63,332/-** | **39,19,968/-** | **L1 in Financial Bid** |
| 2 | | M/s. Chandu SanitationWorkers Welfare Association | 1,60,999/- | 38,63,976/- | L2 in Financial Bid |
| 3 | | M/s. Ujjwal Sanitation Social Service Organization | 1,27,777/- | 30,66,648/- | L3 in Financial Bid |

పై తెలిపిన వివరముల ప్రకారము M/s. Sai Sanitation Social Service Organization, Vijayawada వారు మొత్తము 19 నెంబర్ల టాయిలెట్స్ నిర్వహణ చేయుటకు ఎక్కువ మొత్తము అనగా 2 సంవత్సరాలకు రూ.**39,19,968**/-నగర పాలక సంస్థ ఖాతాకు జమ చేయుటకు అంగీకారము ఇచ్చియున్నారు. ఈ విషయమునంతయు RFP కమిటీ వారి ముందుంచగా వారు కమిటీ మినిట్స్, ది.27-02-2024 ద్వారా అంగీకారమును ఇచ్చియున్నారు.

కావున 19 నంబర్ల టాయిలెట్స్ ను 24 నెలలకు నిర్వహణ చేపట్టుటకు గాను రూ.**39,19,968/-** నగర పాలక సంస్థ ఖాతాకు జమ చేయు నిబంధన తో M/s. Sai Sanitation Social Service Organization, Vijayawada వారికి 2 సంవత్సరములకు అంగీకార పత్రము (LoA) ఇచ్చుటకు ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచడమైనది.

(Rc.SE-122004/2023)

16/270- నగరపాలక సంస్థలో వివిధ చోట్ల గల పబ్లిక్ టాయిలెట్స్, కమ్యూనిటి టాయిలెట్స్ ను మొత్తము 30 నంబర్లను 2 సంవత్సరముల కాలమునకు నిర్వహించుటకు నోటీసు నెం.Rc.SE-106341/2023, ది: 02-02-2024 ప్రకారము 2nd Call RFP పిలవడమైనది.

ఈ టాయిలెట్స్ నిర్వహణకు అవసరమగు ముఖ్య నిబంధనలు ఈ క్రింది విధముగా ఉన్నవి.

10. ఏజెన్సీ వారు 8 గంటలకు ఒక షిఫ్టు గా పరిగణించి అవసరమగు సిబ్బందిని నియమించి టాయిలెట్స్ పరిశుభ్రతను నిబంధనలకు లోబడి పాటించవలెను. అన్ని సెలవు దినములలో కూడా ఈ పద్ధతిని పాటించవలెను.
11. టాయిలెట్స్ పరిసర ప్రాంతములలో ఎవరూ బహిరంగ మూత్ర విసర్జన చేయకుండా ఏజెన్సీ వారు బాధ్యత వహించవలెను.
12. టాయిలెట్స్ నిర్మాణమునకు ఏదైనా రిపేర్లు సంభవించిన యెడల ఏజెన్సీ వారు ఆ రిపేర్లు చేసి నిర్మాణమును కాపాడగలరు.

13. టాయిలెట్స్ నిర్వహణ నగర పాలక సంస్థ అధికారులు అనగా S.I/S.O/AMOH రెగ్యులర్ గా తనిఖీలు నిర్వహించెదరు. ఆ సమయమున ఏదైనా నిర్వహణ లోపము గుర్తించిన యెడల ఆ తప్పును తప్పనిసరిగా ఏజెన్సీ వారు సరిచేసుకోవలెను.
14. నిర్వహణ లోపముల యందు నిర్లక్ష్యము వహించిన యెడల ఏజెన్సీ వారికి నోటీసు ఇచ్చుట జరుగును.
15. ఏజెన్సీ వారు నిర్వహణ ఒప్పందాన్నికుదుర్చుకునేముందు 3నెలల ముందస్తు చెల్లింపుD.D/B.G రూపంలో VMCకి డిపాజిట్ చెల్లించాలి.
16. O&M వ్యవధిలో అన్ని విద్యుత్తు లేదా ఏవైనా ఇతర ఛార్జీలు ఏజెన్సీ వారు భరించవలెను. ప్రతి నెల 15వ తేదీలోపు అన్ని బకాయిలను క్లియర్ చేయాలి.
17. 3 నెలలు దాటి మొత్తము నగదు నగర పాలక సంస్థ కు జమ చేయని యెడల పనిని రద్దు చేయుట జరుగును.
18. టాయిలెట్స్ అప్పగించు సమయమున ఏ విధముగాఉన్నవో కాల పరిమితి అయిన పిదప మరల నగర పాలక సంస్థకు అదే విధముగా అప్పగించవలెను.

**అపరాధ రుసుము:**

టాయిలెట్స్ నిర్వహణ నిబంధనల మేరకు లేని యెడల ఈ క్రింద అపరాధ రుసుములను నిర్వాహకులచే నగర పాలక సంస్థ కు చెల్లించవలెను.

| | | |
|---|---|---|
| 1 | పరిశుభ్రత పాటించని యెడల 10 నంబర్లు నాణ్యతా అంచనాను అతిక్రమించిన యెడల | రూ.500/- ప్రతి అతిక్రమణకు |
| 2 | పరిశుభ్రత పాటించని యెడల 11-20 నంబర్లు నాణ్యతా అంచనాను అతిక్రమించిన యెడల | రూ.1000/- ప్రతి అతిక్రమణకు |
| 3 | పరిశుభ్రత పాటించని యెడల 21-30 నంబర్లు నాణ్యతా అంచనాను అతిక్రమించిన యెడల | రూ.2000/- ప్రతి అతిక్రమణకు |

RFP నోటీసు స్పందనగా M/s Sai Sanitation Social Service Organization, Vijayawada,M/s Chandu Sanitation Workers Welfare Association Vijayawada, M/s Ujjwal Sanitation Social Service Organization Hyderabad, M/s Dhanoosh Economically Poor People Seva Samiti, Guntur, M/s Ravindranath Swatchanda Samkshema Seva Sangham మరియు V. Malyadri, Class -III Civil Contractor RFP లు సమర్పించినారు.ఈ ఆరుగురు RFP లను విశ్లేషించగా వారిలో M/s Chandu Sanitation Workers Welfare Association Vijayawada మరియు M/s Ujjwal Sanitation Social Service Organization Hyderabad వారు అర్హత పొంది యున్నారు. వారి యొక్కprice bidను24-02-2024 న తెరుచుట జరిగినది. వాటి వివరములు ఈ విధముగా వున్నవి:

| S. No | Project Name | Name of the Agency participated in RFP | Monthly Fee payable to VMC after maintenance of all the Toilets (In Rs.) | Fee for 2 years (In Rs.) | Remarks |
|---|---|---|---|---|---|
| 1 | Appointment of Agency/Company for O&M of Community & Public toilets (30 Nos.) at different locations in VMC area for a period of 2 years (2nd Call) | **M/s Sai Sanitation Social Service Organization, Vijayawada** | **3,35,000/-** | **80,40,000/-** | **L1 in Financial Bid** |
| 2 | | M/s Chandu SanitationWorkers Welfare Association | 3,30,999/- | 79,43,976/- | L2 in Financial Bid |
| 3 | | M/s Ujjwal Sanitation Social Service Organization | 2,20,331/- | 52,87,944/- | L3 in Financial Bid |

పై తెలిపిన వివరముల ప్రకారము M/s. Sai Sanitation Social Service Organization, Vijayawada వారు మొత్తము 30నెంబర్ల కమ్యూనిటీ &పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణ చేయుటకు ఎక్కువ మొత్తము అనగా 2సంవత్సరాలకు**రూ.80,40,000**/-నగర పాలక సంస్థ ఖాతా కుజమ చేయుటకు అంగీకారము ఇచ్చియున్నారు. ఈ విషయము నంతయు RFP కమిటీ వారి ముందుంచగా వారు కమిటీ మినిట్స్, ది.27-02-2024 ద్వారా అంగీకారమును ఇచ్చియున్నారు.

కావున 30నంబర్ల కమ్యూనిటీ&పబ్లిక్టాయిలెట్స్ ను 24నెలలకు నిర్వహణ చేపట్టుటకు గాను **రూ.80,40,000**/- నగర పాలక సంస్థ ఖాతాకుజమ చేయు నిబంధన తో M/s Sai Sanitation Social Service Organization, Vijayawada వారికి 2సంవత్సరాలకుఅంగీకార పత్రము (LoA) ఇచ్చుటకు ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచడమైనది.

(Rc. Rc.SE-106341/2023)

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

**పుర పరిపాలనా శాఖ**

నుండి:

శ్రీమతి కె.వసంత లక్ష్మి, బి.కామ్.,

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ,

విజయవాడ.

టు:

గౌరవనీయులైన స్థాయీ సంఘ ఛైర్ పర్సన్

మరియు మేయరు గారికి

మరియు స్థాయీ సంఘ సభ్యులకు,

విజయవాడ నగరపాలక సంస్థ,

విజయవాడ.

**తేది: 28-02-2024**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.28-02-2024 బుధవారం సాయంత్రం గం.04-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: గౌ. డిప్యూటీ మేయర్ గార్లకు,

అందరు అధికారులకు మరియు

అందరు సూపరింటెండెంటులకు,

,, కమీషనరు గారి టేబుల్ నకు.

**ది.28-02-2024న జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/255 | ధృవీకరించడమైనది. |
| 2/256 | ఆమోదించడమైనది. |
| 3/257 | ఆమోదించడమైనది. |
| 4/258 | ఆమోదించడమైనది. |
| 5/259 | రికార్డు చేయడమైనది. |
| | **అదనపు అంశములు:** |
| 6/260 | ఆమోదించడమైనది. |
| 7/261 | ఆమోదించడమైనది. |
| 8/262 | ఆమోదించడమైనది. |
| 9/263 | ఆమోదించడమైనది. |
| 10/264 | ఆమోదించడమైనది. |
| 11/265 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 12/266 | ఆమోదించడమైనది. |
| 13/267 | ఆమోదించడమైనది. |
| 14/268 | వాయిదా వేయడమైనది. |
| 15/269 | ఆమోదించడమైనది. |
| 16/270 | ఆమోదించడమైనది. |

సం./-రాయన భాగ్యలక్ష్మి,
స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు మేయర్,
విజయవాడ నగరపాలక సంస్థ,

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

**ఎజెండా లోని 5 /259 వ అంశమునకు అనుబంధం:**

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.22.1.2024 నుండి 24.02.2024 వ తేది వరకు జమ ఖర్చు వివరములు

| వ. నెం. | వివరములు | 22.1.2024 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 24.02.2024 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 1 | **జనరల్ ఫండ్స్** | | | | | |
| a | జనరల్ ఫండ్స్ (Bank Accounts) | 3,51,42,366 | 15,55,99,081 | 19,07,41,447 | 16,08,62,412 | 2,98,79,035 |
| b | పి. ఎఫ్. అక్కౌంట్ (PF Account) | 4,84,11,077 | | 4,84,11,077 | | 4,84,11,077 |
| 2 | విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ పి.డి. అకౌంట్ (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ఖాతా) | 14,01,90,711 | 9,25,04,364 | 23,26,95,075 | 11,73,83,717 | 11,53,11,358 |
| 3 | అమృత్ పధకము | 0 | 0 | 0 | 0 | 0 |
| 4 | 14 వ ఆర్ధిక సంఘము (14th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 8,44,55,330 | 0 | 8,44,55,330 | 0 | 8,44,55,330 |
| 5 | 15 వ ఆర్ధిక సంఘము (15th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 198,02,02,919 | 0 | 198,02,02,919 | 0 | 198,02,02,919 |
| 6 | **ఇతర ఫండ్స్** | | | | | |
| 1 | జక్కంపూడి లే అవుట్ (Jakkampudi Layout) | 4,45,703 | 0 | 4,45,703 | 0 | 4,45,703 |
| 2 | జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం (JnNURM) | 4,48,274 | 0 | 4,48,274 | 0 | 4,48,274 |
| 3 | ఎస్.బి.ఐ.( జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం ) హౌసింగ్ లోన్ | 2,14,367 | 0 | 2,14,367 | 0 | 2,14,367 |
| 4 | యం.పి.గ్రాంట్ ఫండ్స్ (M.P. Grants 17th Loke Sabha) | 2,41,020 | 0 | 2,41,020 | 0 | 2,41,020 |
| 5 | ఎస్.జె.ఎస్.ఆర్.వై.ఫండ్స్ (SJSRY) | 1,07,49,775 | 0 | 1,07,49,775 | 0 | 1,07,49,775 |
| 6 | రే (RAY) | 1,13,91,370 | 0 | 1,13,91,370 | 0 | 1,13,91,370 |
| 7 | ఎ సి డి పి / ఎస్ డి ఎఫ్ (ACDP/SDF) | 32,58,021 | 0 | 32,58,021 | 0 | 32,58,021 |
| 8 | రోడ్డు గ్రాంట్ (Road Grant)/ ఎయిర్ పోర్ట్ కారిడార్ బి.పి.ఎస్ ఫండ్స్ | 8,11,32,523 | 0 | 8,11,32,523 | 2,09,11,813 | 6,02,20,710 |
| 9 | స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ (SFC) మరియు కనకదుర్గ ఫ్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్స్ మరియు జంక్షన్ ల అభివృద్ధి నిమిత్తం | 13,49,731 | 0 | 13,49,731 | 0 | 13,49,731 |
| 10 | లబ్దిదారుల వాటా (జె.ఎన్. ఎన్. యు. ఆర్ .యం) | 35,06,967 | 0 | 35,06,967 | | 35,06,967 |
| 11 | జాతీయ పట్టణ జీవనోపాధి పధకము (NULM) | 17,43,867 | 0 | 17,43,867 | 0 | 17,43,867 |
| 12 | జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 2,32,890 | 0 | 2,32,890 | 0 | 2,32,890 |
| 13 | సోలార్ పవర్ ప్యాక్ (Solar Power Pack) | 31,313 | 0 | 31,313 | 0 | 31,313 |

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.22.1.2024 నుండి 24.02.2024 వ తేది వరకు జమ ఖర్చు వివరములు

| వ. సెం. | వివరములు | 22.1.2024 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 24.02.2024 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 14 | ఉడా కాలనీ పనులు (UDA Colony Works) | 959 | 0 | 959 | 0 | 959 |
| 15 | ఇరిగేషన్ ప్రాజెక్టు (Irrigation Project) | 11,712 | 0 | 11,712 | 0 | 11,712 |
| 16 | సి. ఆర్ . డి . ఎ. ఫండ్స్ (CRDA Funds) | 1,99,868 | 0 | 1,99,868 | 0 | 1,99,868 |
| 17 | కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్ట పరిహారము | 86,26,795 | 0 | 86,26,795 | 0 | 86,26,795 |
| 18 | యం పి కేశినేని నాని ఫండ్స్ (M.P.Grant K.Nani) | 16,73,655 | 0 | 16,73,655 | 0 | 16,73,655 |
| 19 | సి యస్ ఆర్ ఫండ్స్ (CSR) | 7,92,360 | 0 | 7,92,360 | 0 | 7,92,360 |
| 20 | బి పి యస్ అక్కౌంట్ (BPS Account) | 2,20,516 | 0 | 2,20,516 | 0 | 2,20,516 |
| 21 | యన్ యు హెచ్ యం అక్కౌంట్ (NUHM) | 13,17,705 | 0 | 13,17,705 | 0 | 13,17,705 |
| 22 | స్వచ్ఛాంధ్ర ఫండ్స్ (Swatchandhra Funds) | 30,091 | 0 | 30,091 | 0 | 30,091 |
| 23 | కృష్ణా పుష్కరం -2016 నిధులు | 29,902 | 0 | 29,902 | 0 | 29,902 |
| 24 | మహిళా పార్లమెంటు సదస్సు 2017 నిర్వహణ కొరకు | 32,524 | 0 | 32,524 | 0 | 32,524 |
| 25 | షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ గ్రాంట్ (SCSP) | 75,165 | 0 | 75,165 | 0 | 75,165 |
| 26 | వీధి దీపాల తరలింపు నిమిత్తం మెట్రో నిధులు | 23,71,696 | 0 | 23,71,696 | 0 | 23,71,696 |
| 27 | ట్రైబల్ సబ్ ప్లాన్ గ్రాంట్ (TSP) | 1,72,670 | 0 | 1,72,670 | 0 | 1,72,670 |
| 28 | వై.ఎస్.ఆర్. హౌసింగ్ | 0 | | 0 | | 0 |
| 29 | అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (UPHC) | 0 | 0 | 0 | 0 | 0 |
| 30 | టిడ్కో ఇళ్ళు నిమిత్తము వసూలు చేయబడిన బెనిఫిషరీ కాంట్రిబ్యూషన్ తిరిగి చెల్లించు నిధులు | 0 | 0 | 0 | 0 | 0 |
| 31 | కాపు కార్పోరేషన్ నిధులు | 23,01,525 | 0 | 23,01,525 | 0 | 23,01,525 |
| 32 | దుర్గగుడి అభివృద్ధి నిధులు | 40,54,888 | | 40,54,888 | | 40,54,888 |

| 22.1.2024  నుండి 24.02.2024 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | | |
|---|---|---|
| వ.నెం. | జమలు | మొత్తం (రూ.) |
| 1 | పన్నులు | 12,48,47,464 |
| 2 | ఇతర పన్నులు | 7,51,64,310 |
| 3 | వృత్తి పన్ను | 74,98,539 |
| 5 | ఇతరములు | 4,05,93,132 |
| | **మొత్తం** | **24,81,03,445** |
| | **<u>ఖర్చులు</u>** | |
| 1 | కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 8,86,05,801 |
| 2 | కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 26,94,654 |
| 3 | గౌరవనీయ మేయర్, డిప్యూటీ మేయర్,  కార్పోరేటర్లు మరియు కో ఆప్టెడ్ మెంబర్ల గౌరవ వేతనములు మరియు కన్వేయన్స్  ఎలవెన్స్ | 4,37,432 |
| 4 | జీత భత్యములు | 81,41,976 |
| 5 | ఇన్ కం టాక్స్ చెల్లింపులు | 21,05,619 |
| 6 | ఇ.ఎస్.ఐ చెల్లింపులు | 5,65,908 |
| 7 | జి ఎస్ టి చెల్లింపులు | 87,33,464 |
| 8 | వాహనముల అద్దె చెల్లింపులు | 8,87,780 |
| 9 | ఇంజినీరింగ్ సెక్షన్ "సీ" బిల్లులు | 6,99,896 |
| 10 | అక్కౌంట్స్ సెక్షన్ "సీ" బిల్లులు | 3,290 |
| 11 | వెహికల్ డిపో "సీ" బిల్లులు | 28,05,602 |
| 12 | హార్టికల్చర్ సెక్షన్ "సీ" బిల్లులు | 9,21,154 |
| 13 | పి. అర్.ఓ. సెక్షన్ "సీ" బిల్లులు | 1,31,385 |
| 14 | హెల్త్ సెక్షన్ "సీ" బిల్లులు | 20,49,795 |
| 15 | సెక్రటరి సెల్  "సీ" బిల్లులు | 21,196 |
| 16 | వాయిస్  సెక్షన్ "సీ" బిల్లులు | 29,36,399 |
| 17 | యు. సి. డి.   సెక్షన్ "సీ" బిల్లులు | 7,11,881 |
| 18 | ఎస్టేట్  సెక్షన్ "సీ" బిల్లులు | 8,39,180 |
| 19 | అదనపు కమీషనర్ (ప్రాజెక్ట్స్ )  సెక్షన్ "సీ" బిల్లులు | 5,91,454 |
| 20 | స్టేషనరీ మరియు ప్రింటింగ్ | 10,000 |
| 21 | టెలిఫోన్ బిల్లులు | 3,79,958 |
| 22 | హెచ్.యస్.డి.ఆయిల్ కొనుగోలు | 2,57,96,004 |
| 23 | పెట్రోల్ కొనుగోలు | 21,48,479 |
| 24 | ఎలిమెంటరీ / సెకండరీ స్కూల్ కంటింజెంట్ స్టాఫ్ వేతనములు | 3,38,530 |
| 25 | ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ వారికి  క్రొత్త స్తంభముల కొరకు చెల్లింపులు | 18,18,725 |
| 26 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ భవనముల  అద్దెలు | 9,71,240 |
| 27 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ  కరెంట్ బిల్లులు | 2,95,910 |
| 28 | పి.ఆర్. ఓ గౌరవ వేతనము | 39,700 |
| 29 | యస్.బి.ఐ.లోన్ వడ్డీ చెల్లింపులు | 51,80,000 |
| | **మొత్తము** | **16,08,62,412** |

| విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ (ట్రెజరీ - సి.ఎఫ్.ఎం.ఎస్ ) పి.డి. అకౌంట్ నెం.8448001020102001001VN ద్వారా చెల్లింపునకు సి.ఎఫ్.ఎం.ఎస్. ల ది. 22.1.2024 నుండి 24.02.2024 వరకు పంపబడిన బిల్లుల వివరములు | | |
|---|---|---|
| **వ.సెం.** | **వివరములు** | **మొత్తం (రూ.)** |
| 1 | ఎ పి సి ఓ ఎస్ ద్వారా వేతనములు | 8,31,02,684 |
| 2 | LTCC వారికి చెల్లింపులు | 1,79,07,189 |
| 3 | సి డి ఎం ఎ (జిమ్ ఎక్యుప్మేంట్ ) కు చెల్లింపులు | 39,95,040 |
| 4 | పేపర్ ప్రకటనల చెల్లింపులు | 23,78,804 |
| 5 | లైబ్రెరిసెస్ చెల్లింపులు | 1,00,00,000 |
| | **మొత్తము** | **11,73,83,717** |

సం./- ఎస్.ఎన్.చక్రవర్తి,
ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.